# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 08 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6


## పొట్లపహాడ్‌ను సందర్శించిన శాస్త్రవేత్తలు, అధికారులు



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలంలోని పొట్లపహాడ్, దూపహాడ్ గ్రామాలను శుక్రవారం కంపసాగర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో సిఫార్సు చేసిన సమయానికి కన్న ముందుగా నారు పోయడం, చలి తీవ్రత, నాటు ఆలస్యంగా వేసిన తల్లికర్ర ముందుగా ఈనే అవకాశం ఉందన్నారు. 40 నుండి 45 రోజుల నారును నాటు వేసినప్పుడు, రైతులు చివరగా దమ్ము చేసినప్పుడు డిఏపి వేసిన తరువాత యూరియా వేయకపోవడంతో ఇలాంటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా యాసంగిలో చలి, చౌడు భూములు, నీటి ఎద్దడి, సరైన పోషకాలు యాజమాన్య లోపంతో కూడా ఇలా జరుగుతుందన్నారు. తల్లి కర్ర ఈనిన రైతులు ఎకరానికి 3035 కిలోల యూరియాను వెంటనే వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపసాగర్ శాస్త్రవేత్తలు బ్రీడర్ డాక్టర్ శ్రీధర్, ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాములమ్మ, ఆగ్రనమిస్ట్ డాక్టర్ సంధ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, రైతులు ఉన్నారు.

**గ్రామాల్లో తిరుగుతున్న**

# అడవిదున్న మృతి

### మూడు రోజుల అటవీ అధికారుల రెస్క్యూ ఆపరేషన్

### ఫలించని అటవీశాఖ అధికారుల ప్రయత్నం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గత కొన్ని రోజుల నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు గ్రామాలలో తిరుగుతున్న అడుగుతున్న శుక్రవారం బోనగిరి మండల పరిధిలోని సిరివెనుకుంట గ్రామ శివారులో మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. స్థానికులు, అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రివేళలలో మాదారం తండా, రావి పహాడ్, రావి పహాడ్ తండా, జంపల్లి,బొల్లేపల్లి సిరివెనీకుంట,తో పాటు ఆయా గ్రామాలలో అడవి ప్రాంతాలలో సంతరించుకుంటూ ఉండగా గ్రామాల రైతులు మూడు రోజుల నుండి బయ ఆందోళనలతో కంటికి కునుకు లేకుండా కొన్ని రోజులు గా అటవీ శాఖ అధికారులకు ముప్పు తిప్పలు పెట్టినట్లు తెలిపారు. గ్రామాలలో రైతులు వ్యవసాయ పొలాలలో పనుల నిమిత్తం వెళ్లకుండా భయానక వాతావరణం నెలకొందని తెలిపారు. గ్రామస్తులు అడవి శాఖ అధికారులకు సమాచారం అందించగా అధికారులు హుటాహుటిన సిరివెనుకుంట సంఘటన స్థలాన్ని చేరుకొని సంతరిస్తున్న ఎట్టకేలకు అడవి దున్నను మత్తు ఇంజక్షన్ ఇవ్వగా కొండలలో,గుట్టలలో పరుగులు తీస్తూ గుట్ట ఎక్కిన దున్న ప్రమాదవశాత్తు గుట్ట నుండి జారి పడగా ఆ దున్న మృతి చెందినట్లు జిల్లా అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడవి జిల్లా అధికారిని పద్మజ రాణి మాట్లాడుతూ గత కొన్ని రోజుల అటవీ శాఖ అధికారులు 4 బ్యాచులుగా ఏర్పడి విడివిడిగా వెతికినట్లు ఆమె అన్నారు. కొన్ని రోజుల నుండి విపరీతంగా తిరిగి నీరసమై ఉం డడంతో దున్న అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. దున్నను సర్వ ప్రయత్నాలు చేసి మత్తు ఇంజక్షన్ ఇవ్వగా ప్రమాదవశాత్తు ఆ గుట్ట పై నుండి జారిపడి చనిపోయినట్లు తెలిపారు. అడవి అధికారుల ప్రయ త్నం చివరకు విఫలమైందని తెలిపారు. ప్రభు త్వ సంబంధిత అధికారులు ప్రభుత్వ నియమా నిబంధనల ప్రకారం పంచనామా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## ప్రమోద్ కుమార్‌ను ఆదుకుంటాం : మంత్రి



**ప్రజాపక్షం/భువనగిరి:** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి భువనగిరి పర్యటనకు విచ్చేసి ఇటీవల సతీ వియోగం పొందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఇంటికి విచ్చేసి రోజా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో ప్రమోద్ కుమార్ సతీమణి రోజా మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని, వారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, వివిధ సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సురపంగ శివలింగం ,ఇటుకల దేవేందర్, పిట్టల బాలరాజు, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్లు పడిగల ప్రదీప్ పాల్గొన్నారు.

## విద్యార్థికి చదువు తరగని గని... అంజయ్య



**ప్రజాపక్షం /మునుగోడు :** గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పరీక్షలకు ఉపయోగ పడే విధంగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య అన్నారు. శుక్రవారం మునుగోడు మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అంజయ్య హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ నారాయణ, ఎండి రఫీ, రేణుక,దత్తీశ్వర్, యాదయ్య వెంకటేశ్వర్లు,సంజీవ,అంజనేయులు, గిరి, తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీగా పూల రవీందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పర్వతారెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తున్న పూల రవీందర్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్‌టియు టిఎస్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టియు బలపరిచిన జాక్టో అభ్యర్థికి ఉపాధ్యాయులు అండగా ఉండి గెలిపించాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దుకింద ట్రెజరీ వేతనాలను చెల్లించాలని, కస్తూరిబా ఉపాధ్యాయులకు టైం స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వర్ రావు, బంధం వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, షేక్ భాష, కోటగిరి శివయ్య, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, బూర వెంకటేశ్వర్లు, సాముల వెంకట్ రెడ్డి, జయరం, కళింగరెడ్డి, శ్యాంసన్, అంజయ్య పాల్గొన్నారు.

## పిపపల్లిని ప్రత్యేక ఎంపిటిసి స్థానంగా ప్రకటించాలి



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పిప పల్లి మండల కేంద్రాన్ని ప్రత్యేక ఎంపిటిసి స్థానంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు శుక్రవారం ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మండల కేంద్రంలో 3300 ఓట్లు ఉండగా అదనంగా గిరిజన తండా ఆయన మునవత్ తండాను కలపటం వల్ల రేపు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కోల్పోయే అవకాశం ఉందని వాపోయారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గౌర్ల శ్రీనివాస్ యాదవ్, బొల్లి గోర్ల కొండల్ యాదవ్,అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి,పేర్ల లక్ష్మయ్య,పిల్లి కృష్ణయ్య,ధర్మపురం శ్రీనయ్య తదితరులు ఉన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** జిల్లా పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్ యువతేజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మండలంలో శుక్రవారం ముగిశాయి ఈ సందర్భంగా ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు మా ట్లాడుతూ యువత సమాజంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ క్రీడల్లో మొత్తం 8 జట్లు పాల్గొనగా మొల్కపట్నం మొదటి విజేతగా ఆమనగల్లు రెండవ విజేతగా పాములపాడు మూడో విజేతగా నిలిచాయాయి ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్, పోలీస్ సిబ్బంది ప్రకాష్,ఏవో నితిన్,అంబేద్కర్, పిఈటి దేవేందర్,వెంకటరెడ్డి,మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థులలో ప్రతిభను వెలికితీయాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** హైద్రాబాద్‌లో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో ఇంగ్లీష్ యాక్టివిటిలో సత్తా చాటిన కోదాడ బ్రిలియంట్ విద్యా సంస్థల ఇంగ్లీష్, లైబ్రరి, కాంపిటేషన్‌లో కోదాడ విద్యార్థులు విజయదుందుబి మోగించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బ్రిలియంట్ అంటే బ్రాండ్ ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్ బ్రాండ్ అని, మొత్తం 60 బ్రాంచ్‌లకు స్కూల్ లెవల్‌లో జోనల్ లెవల్‌లో స్టేట్ లేవల్‌లో అన్ని బ్రిలియంట్ బ్రాంచ్‌లకు దీటుగా కోదాడ బ్రిలియంట్ విద్యార్థులు 8 బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పిఎస్‌ఎన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/కోదాడ:** నవోదయ విద్యాలయాల్లో 9, 11 తరగతుల మిగుల సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం కోదాడ పట్టణంలోని జడ్పి బాలుర, ఉన్నత పాఠశాల, కెవిఎస్‌బిఎం జడ్పి బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసిరెడ్డి పాఠశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి షేక్ సలీంషరీఫ్ తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు 10 గంటలకే పరీక్ష కేంద్రానికి హాజరునానున్నట్లు తెలిపారు.


## సేవాభావాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రతి ఒక్కరు సమాజ సేవ కోసం సేవాభావాన్ని అలవర్చుకోవాలని శ్రీ భాను పురి సేవా బృందం నిర్వహకులు శ్రీరంగం రాము అన్నారు. శుక్రవారం చిల్లంచర్ల అనంతరాములు వర్ధంతి సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, వర్ధంతులు అర్భాడం చేయకుండా సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. వెంపటి రజిని, సోమా కృష్ణవేణి, వేదవతి, మమత, స్వప్న, తోట శ్రీనివాస్, లక్ష్మి, పబ్బతి వేణుమాధవ్, వెంపటి శబరినాథ్, సంతోష్, రవితేజ పాల్గొన్నారు.

## అంజయ్య ఆత్మకు శాంతిచేకూరాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు వూర రాంమూర్తి యాదవ్ తండ్రి అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ రాష్ట్ర పర్యాట అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జె గార్డెన్‌లో నిర్వహించిన అంజయ్య దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, ఎండి షఫిఉల్లా, నిమ్మల వెంకన్న, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్ గౌడ్, ధర్మా నాయక్ ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణ, ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**ప్రజాపక్షం/కోదాడ :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తాం అని, చట్ట సభల్లో ఆమోదించడం స్వాగతిస్తున్నామని, బిల్లు పెట్టాలని, ఇంప్లిమెంటేషన్ చేసి అమలు జరగాలని ఎమ్మార్పీఎస్ దక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబు మాదిగ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వారినివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల కాలంగా వర్గీకరణకై ఎన్నో పోరాటాలు చేశామని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు మాదిగల చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉప సంఘ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కమిటి సభ్యులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క, మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పంబాల, మన్నే కులాలను క్యాటగిరిలో ఏ నుంచి తొలగించి సి కేటాగిరిలో చేర్చాలని, బలహీనులుగా ఉన్న బుడగజంగాలు, దక్కలి కులాలను ఏ క్యాటగిరిలో ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లె పంగు స్వామి, నారకట్ల ప్రసాద్, కాశయ్య, పిడమర్తి బాబురావు, సోంపంగు శ్రీను, చిన్ని, చంటి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమి చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు లు అన్నారు. ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ స్థాయి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్టుకు సంబధించిన విజేతలకు నేడు కోదాడ పట్టణంలోని రేస్ కళాశాలలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగటం ద్వారా సమాజానికి ఉపయోగపడాలని, ప్రజల్లో ఉన్నటువంటి మూడనమ్మకాలపై వారిని చైతన్యవంతం చేయాలని అన్నారు. అనంతరం నిర్వాహకులకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్‌లు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులు టాలెంట్ కార్యక్రమంలో 494 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, శ్రీనివాసరావు, అంబాల వెంకటి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, పదిరె మహేష్, మండవ మధు, రమేష్ పాల్గొన్నారు.

## జాట్కో అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ఫిబ్రవరి 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో జాట్కో అభ్యర్థి పూల రవీందర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జాట్కో సెక్రటరీ జనరల్ కె కృష్ణుడు, ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు పర్వతంరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ డివిజన్‌లో ప్రచారం అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కావాలంటే పూల రవీందర్‌ను గెలిపించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, డిఎలు పిఆర్‌సి, ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు, మోడల్ స్కూల్‌లో పనిచేసే టీచర్లకు జీతాలు చెల్లించి, కెజిబివి టీచర్లకు టైం స్కూల, రెగ్యూలరైజేషన్, ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను పరిష్కారిస్తామని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పాఠశాలలు బలోపేతం కావాలంటే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పెద్ద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు యువత పాటుపడాలి




**ప్రజాపక్షం/చిట్యాలః** సమాజంలో డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించుటకు యువత దోహదపడాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో డివైఎఫ్ఐ డ్రగ్స్‌ను తరిమివేద్దాం అన్న నినాదంతో రూపొందించిన వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ సమాజానికి చీడ పురుగులు తయారయ్యాయని, వాటి నిర్మూలనకు యువత నడుం బిగించాలన్నారు. వీటి విషయంలో యువతలో చైతన్యం తేవడానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీస్ శాఖతో కలిసి జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు విస్తరించిన గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ పట్టణ శాఖ అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జిట్ట సురేష్, నాయకులు జిట్ట దినేష్, వెంకన్న, సాయి, గోపి, భరత్, వెంకటేష్, నాగరాజు, నవీన్ తదితరులున్నారు.



## ప్రతీ కార్యకర్తకు బిఆర్ఎస్ అండ

**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, ఎవరు ఆదైర్యపడవద్దని కోదాడ మాజీ ఎంఎల్ఎ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వెన్నముక ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న మల్లయ్యయాదవ్ వారి ఇంటికి వెళ్లి పరమార్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింతా కవితారెడ్డి, శెట్టి సురేష్‌నాయుడు, దొంగల లక్ష్మి నారాయణ, పొట్టా విజయకిరణ్, ముత్తవరపు రమేష్, షేక్ ఉద్దండు, ఇమ్రాన్‌ఖాన్, మాదాల ఉపేందర్, కిరణ్ పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన అశ్రమ పాఠశాల వసతి గృహంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులు కలెక్టర్‌గా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి, ప్రధానోపాధ్యాయురాలు కె. నాగజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నేరవేర్చాలని, వసతిగృహాల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి, సుజాత, రేణుక, పద్మబాయి, స్వరూప, రేణుక, ప్రియాంక, స్వాతి, నాగేశ్వరరావు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## టిబి నిర్ధారణ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** టిబి నిర్ధారణ పరీక్షలను 48వ వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం వార్డులోని కోటమైసమ్మ బజారులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్షల కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలు అధికంగా ఉన్న 48వ వార్డులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉచిత శిబిరం నిర్వహించడం హర్షణీయమన్నారు. టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఉచితంగా అందిస్తారన్నారు. టిబి వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించకపోతే శరీరంలో వ్యాప్తి చెంది జీర్ణవ్యవస్థను దెబ్బతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, సూరప్‌వైజర్ ఏకస్వామి, ల్యాబ్ టెక్నిషియన్ సుష్మ, ఎఎన్ఎం చిలకమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబ సభ్యులకు గుత్తా పరామర్శ

**ప్రజాపక్షం/చిట్యాల:** తమ స్వగ్రామానికి చెందిన మహిళ మృతి చెందగా విషయం తెలుసుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకుని మృతురాలికి నివాళులు అర్పించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని భిక్షం భార్య అండాలు అనారోగ్య కారణాలతో మృతి చెందింది. అండాలు భౌతిక కాయానికి పూలమాలలు సమర్పించిన గుత్తా, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, నాయకులు చెరుకు సైదులు, పోలగోని సైదులు, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కులగణన రిపోర్ట్ పునః సమీక్షించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన సర్వే రిపోర్ట్‌ను పునః సమీక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కులగణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని, కులగణన సమగ్రంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా ఎక్కడ జరగలేదన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం 42శాతం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, దొనేటి శేఖర్, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవ సేవ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవసేవయే మాధవ సేవా అని తహసీల్దార్ ఎన్.హరిబాబు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర్ చాటర్ ప్రెసిడెంట్ మురారి, భాగ్యలక్ష్మి కుమారుడు రాఘవేంద్ర జన్మదినాన్ని పురస్కరించుకోని శుక్రవారం గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థులకు అల్పాహారం, పండ్లు, పుస్తకాలు పంపిణి చేసి మాట్లాడారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్లబ్ సభ్యులు పేద వర్గాలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, శ్రీనివాసచౌదరి, బీఎం. నాయుడు, లింగయ్య, సింగు రాంబాబు, కోల సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/భువనగిరి :** సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందుకు వెళ్లేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ శమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్ నివేదికను రాష్ట్ర మంత్రివర్గం శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో వర్గీకరణపై తదుపరి కార్యకాచరణ కోసం ప్రభుత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో విజ్ఞాపన చేశారు. భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వీలైనంత త్వరగా వర్గీకరణ అమలుజరిగేల ముఖ్యమంత్రిని ఒప్పించాలని కోరారు. అంతకుముందు అసెంబ్లీలో కమీషన్ నివేదికను ఆమోదించిందుకు గాను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత సంఘాల నాయకులతో కలిసి మంత్రిని సన్మానించారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనంలో మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు



మంజూరి చేసి పనులు పూర్తిచేయించి వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సోమేశ్వర ఆలయ కమిషన్ చైర్మన్ కొల్లురి రాజు, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, బర్రె సుదర్శన్, బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, బానోతు భాస్కర్ నాయక్, దర్గాయి దేవేందర్, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/బొమ్మలరామరం :** మండలంలోని తిమ్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూగల రఘునందన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నూతన స్టేజి సుమారు రూ.3 లక్షల సొంత నిధులతో నిర్మించి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేదల ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవ అవలంబించుకోవాలని వారి తండ్రి ప్రతాప్ రెడ్డి చేసిన సేవలను చిన్నతనం నుండే చూస్తూ అవలంబించుకున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన ఊరుకు చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సేవ చేసే గుణం అవలంబించుకోవాలని అన్నారు. ఎంఈఓ రోజా రాణి, గ్రామస్తులు నాశమైన వెంకటేష్, దండు యాదగిరి, తునికి మహేష్,కాశమైన కనకరాజు, శ్రీశైలం, పాశం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలివేరు దుర్గయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పని మీద ఆధారపడి జీవిస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్య చూపి సకాలంలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలిలకిస్తున్న రూ.600 కూలి నుంచి రూ.700 పెంచాలని, పురుషులతో సమానంగా మహిళలకు కూడా వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో జరిగిన ఉపాధి హామీలో అవకతవకలపై విచారణ చేపట్టి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీలో పనిచేయని వారికి కూడా జాబ్ కార్డులు ఇస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మణెమ్మకు మంత్రి కోమటిరెడ్డి, బీర్ల ఐలయ్య నివాళులు




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి మాతృమూర్తి యెల్లంల మణెమ్మ దశ దిన కర్మలో తెలంగాణా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రపి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పాల్గొని మణెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంజీవరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మోత్కూర్ మార్కట్ కమిటి చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, నూనేముంతల విమల వేంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, ఆలేరు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, కాంగ్రేస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బాస్కరుని రఘునాథరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం, ఆలేరు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఏజాజ్, మాజీ జడ్పిటిసిలు కోలుకొండ యాదగిరి, కొంతం మోహన్ రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, యాస లక్ష్మారెడ్డి, కాంగ్రేస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పెన్సనర్లకు ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తి చేసుకోని ఆ సర్వీస్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా చెల్లించి రిటైర్ అయిన తరువాత జీవన భృతికి పెన్షన్ పొందుతారని, పెన్షన్ ఆదాయం కానప్పుడు పెన్షన్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ వసూలు చేయకూడదని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి పెన్షన్లపై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కర్ర రాంరెడ్డి, వనం పర్వతాలు, రాంబాబు, వీరభద్రరావు, శివ, రాజేశ్వర్‌రావు, రవీందర్, రాంబాబు, సత్తార్, కృష్ణారావు, మురళీధర్‌రావు, నరసింహారావు, రామారావు, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తులకు పెద్దపీట



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతివృత్తులకు పెద్దపీట వేస్తున్నారని విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి అన్నారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా 16కులాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చి ధృవీకరణ పత్రాలు, సంబంధిత పనిముట్లను 2028 వరకు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అనానరు. పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హనుమాచారి, సాంబశివరావు, సుబ్బారావు, రామారావు, హరిబాబు, జానకిరామ్, శేఖర్, వెంకటచారి, నాగచారి తదితరులు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధికి సంఘటితం కావాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంఘం అభివృద్ధికి సభ్యులు సంఘటితం కావాలని పద్మశాలి సంఘం నియోజవకర్గ, పట్టణ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే భవనంలో సంఘం ఆద్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పేద కులస్థుల అభివృద్ధికి సభ్యులు పాటుపడాలన్నారు. ఐక్యమత్యంగా ఉన్నపుపడే హక్కుల సాదింపబడుతాయని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లలమర్రి రవికుమార్, శాశ్వత గౌరవ అధ్యక్షుడు తిరందాసు గేణుగోపాల్, కన్వీనర్ పున్నా రాములు, గౌరవ అధ్యక్షుడు చెరుపల్లి పట్టాభిరామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిప్రోలు రమేష్, భిక్షం పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ముదిగొండ వెంకట్

**ప్రజాపక్షం/డిండి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) కామదేను గౌరారం గ్రామశాఖ అధ్యక్షుడిగా ముదిగొండ వెంకట్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు మాదిగ జర్నలిస్టు ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, మాదిగ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు రవీందర్, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, ఎంఆర్‌పిఎస్ డిండి మండల అధ్యక్షులు రేణయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.



## డప్పుల బహూకరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** లక్ష డప్పులు వేల గొంతులు నినాదంతో జరుగు కార్యక్రమంలో భాగం గా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ పిలుపు మేరకు త్వరలో హైద్రాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి మద్దతుగా పల్లివాడ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కంభంపాటి శ్రీనివాస్ శుక్రవారం పది డప్పులను అందచేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువతి మృతి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వేదింపులు తాళలేక ఉరి వేసుకోని యువతి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన పల్లా సైదులు కుమార్తె వాణి (19) ఇంటి ముందున్న స్నానాల గదిలో ఉరివేసుకోని మృతిచెందింది. అదే గ్రామానికి చెందిన మద్దెల సతీష్ వేదింపుల వల్లనే తన కుమార్తె ఉరి వేసుకుందని తండ్రి సైదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు రాయగిరిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ మాజీ వైఎస్ చైర్మన్ చింతల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం రాయగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కోనేరు వద్ద పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే లైటింగ్ ఇతర ఏర్పాట్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 12న స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం 13న రథోత్సవం 14న చక్ర తీర్థం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్, నాయకులు దాసరి శ్రీనివాస్, సుధగాని మహేందర్, పోచంపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు రాజకీయ నాయకులుగా,ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాము బహుమతులను అందజేశారు.



## ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందిచుకోవాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కర్విరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, శిఖర ప్రతిష్ట మహోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవమార్గంలో నడిచినప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తే సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపిపి తడకమల్ల రవి కుమార్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పుల నాగమల్లు యాదవ్, వెంకన్న, భాస్కర్, సైదులు, రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ముదిగొండ వెంకట్



**ప్రజాపక్షం/డిండి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) కామదేను గౌరారం గ్రామశాఖ అధ్యక్షుడిగా ముదిగొండ వెంకట్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు మాదిగ జర్నలిస్టు ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులు జీడి మెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ అధ్యక్షునిగా ఎన్నికైన ముదిగొండ వెంకట్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యం అయి మాదిగ జాతి హక్కులకై పోరాడుతూ త్వరలో మంద కృష్ణ మాదిగ నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, మాదిగ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు రవీందర్, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, ఎంఆర్‌పిఎస్ డిండి మండల అధ్యక్షులు రేణయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిని ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20న హైద్రాబాద్‌లో నిర్వహించే సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండగా పని చేస్తామని ప్రజా పాలన అని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే సంక్షేమ పథకాలు అంటూ ప్రజల వద్దకు వస్తున్నారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. గత పాలకులు అవలంభించిన




విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, దండి ప్రవీణ్, రమేష్, దూదిపాల ప్రవీణ్, శ్రీధర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## స్వామివారి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని మహదేవ్పూర్ గ్రామంలో గల పురాతన శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26, 27, 28 తేదీలలో జరుగుతాయని ఆలయ చైర్మన్ కే.శివారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో స్వామివారి బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తూ విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏటా నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలు మహాశివరాత్రి రోజున ప్రారంభమై 28వ తేదిన చక్రస్థానంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈ ఉత్సవాలకు హైదరాబాద్ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జస్వంత్ సింగ్, దండం ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, భూపాల్ రెడ్డి, మునిగాల కృష్ణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి రుద్ర వెంకటేష్, ఆలయ పూజారులు శ్రీమన్నారాయణ, ఆచార్యులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** విద్య పట్ల పిఆర్ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని జనగాం జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కత్తుల ఉదయ అన్నారు. శుక్రవారం జనగాం, సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాల పంపిణీ చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇప్పటికే విజయవంతంగా కొనసాగిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు పాండు రంగారావును శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జె.జగన్, నారాయణపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పిఆర్ఆర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్, వెంకటేశ్వరరావు, భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇస్లావత్ సంతోష్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని దేవరోనితండాకు చెందిన ఇస్లావత్ సంతోష్(19) మృతి బాధాకరం అని టిపిసిసి సభ్యుడు, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్‌లు అన్నారు. దోవరోనితండాకు చెందిన ఇస్లావత్ సంతోష్ హైదరాబాద్ నుండి బయలుదేరి స్వగ్రామం అయిన దేవరోనితండాకు బైక్ పై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. శుక్రవారం సంతోష్ పార్థివ దేహానికి వారు పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న వయస్సులో సంతోష్ మృతి ఆ కుటుంబానికి తీరనిలోటు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు రమావత్ లాలునాయక్, రాకేష్‌నాయక్, రవినాయక్, గుండెబోయిన లింగంయాదవ్, మాజీ ఎంపిటిసి శంకర్‌నాయక్, మూడావత్ వెంకటేష్‌నాయక్, పంగ లాలయ్య పాల్గొన్నారు.

## 17, 18 ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత విద్యార్థి ఫేడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 45వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం దేవరకొండ నియెజకవర్గ అధ్యక్ష్య, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగె వెంకటేష్ కోరారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలసి వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 17, 18వ తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 45వ జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగం కుంటు పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మనోజ్, గురు, కవిత, శ్రీకాంత్, శారధ, స్వాతి, మౌనిక, త్రిష తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల పరిధిలోని యాపలపాయ తండా గ్రామానికి చెందిన డీలర్ భాషా నాయక్ నీలా కుమార్తె ఇందుమతి విజయ్‌కుమార్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిత్రియాల శ్రీమంతులు పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహా రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మకట్‌లాల్‌నాయక్, పూజారి రఘు, మాజీ సర్పంచ్ దేవూజ నాయక్, సోమాని, మాజీ ఉప సర్పంచ్ దవుడా నాయక్, జబ్బార్, తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు రమేష్, బాబులాల్, శకృ నాయక్, హన్మ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల హల్‌చల్



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వీధి కుక్కలు విచ్చల విడిగా తిరుగుతూ హల్చల్ చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఆసుపత్రిలో వాడిన వస్తువులను గోడలపై నుండి పడేస్తున్న సిబ్బంది తీరుతో వీధికుక్కల బెడద ఎక్కువైనట్లు రోగుల తరుపు బంధువులు చెబుతున్నారు. వీధి కుక్కలను అదుపు చేసే వారేలేరని ఆసుపత్రిలో విచ్చలవిడిగా వీధి కుక్కలు తీరుగుతూ ఆసుపత్రికి వచ్చే రోగులను భయాందోళలకు గురిచేస్తున్నాయని, అధికారులు స్పందించి ఆసుపత్రిలోకి వీది కుక్కలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

## రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/దేవరకొండ:** పట్టణంలో శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలను డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, పొట్ట మురళి, భాస్కరాచారి, ఆంజనేయులు, సైదులు, జీవ, ఉదయ్, రమేష్, ప్రభు, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలుకలు పంపిణీ

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలో గల మూడు అంగన్వాడీ సెంటర్‌లలోని చిన్నారులకు శుక్రవారం సిపిఐ మహిళ నాయకురాలు నల్పరాజు పుష్పలత పలుకలను పంపిణీ చేశారు. అంగన్వాడీ సెంటర్‌లోనే చిన్నారులకు పలుక బలుపం పట్టే విధంగా టీచర్లు ప్రయోగం చేయించాల న్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు సునీత , కేదారి, జగదీశ్వరీ ,చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా మార్కండేశ్వర స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం రథోత్సవం నేత్రపూర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం అందమైన పూలదండలతో అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులు కొలువుదీరి ప్రధాన పురవీధుల గుండా రథోత్సవ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మంగళ నిరాజనాలతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాట భజన బృందాలు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మంగళ వాయిద్యాలచే పురవీధుల గుండా రథోత్సవం సాగుతున్నప్పుడు భక్తులు కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, ధర్మకర్తలు వివిధ పద్మశాలి యువజన సంఘాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిజెపికి సానుకూల ఫలితాలు



**ప్రజాపక్షం/దేవరకొండ:** స్థానిక సంస్థల్లో బిజెపికి సానుకూల ఫలితాలు రానున్నాయని ప్రజలు బిజెపిని ఆదరించాలని బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్యలు అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన డా. నాగం వర్షిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంచి ఫలితాలు సాధిస్తామని, కార్యకర్తల సమష్టి నిర్ణయంతో అన్ని స్థానాలలో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర్, శంకర్, చండీశ్వర్, హరి, రమేష్‌లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మిషన్ పరి వర్ధన్, యువతేజం, కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పిదేశాల మేరకు నిర్వహిస్తున్న మిషన్ పరి వర్ధన్, యువతేజం కార్యక్రమాలు యువతలోని క్రీడ స్ఫూర్తిని బయటకు తీసుకువస్తుందని వారి యొక్క ప్రతిభను వెలికితీస్తుందని వివరించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరము క్రీడాకారుల కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, ఉపాధ్యాయులు, మండల యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చెక్కులు అందజేత

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రభుత్వ మని చెరువుగట్టు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో మంజూరైనా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామానికి చెందిన దయ్యాల మల్లయ్యకి రూ.60వేలుల,కొమ్ము సాయి కుమార్ కి రూ. 41వేలుల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రెగట్టే రాజ శేఖర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్,పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి,మల్గ శంకర్,యువజన కాంగ్రెస్ నాయకులు కుకూట్ల శ్రీకాంత్,గౌరీదేవి రాజు,గాదరి వెంకట్, వంటేపాక శేఖర్, బింపాక శంకర్,వనం సతీష్ పాల్గొన్నారు.



## హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం 8,71,424 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ సంధిగారి బసవయ్య తెలిపారు. శుక్రవారం చేపట్టిన హుండి లెక్కింపులో స్వామివారికి ఈ సంవత్సరం అధిక ఆదాయం రావడం భక్తులు కోరిన కోరికలు తీర్చే దైవమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకట లక్ష్మి , కార్యనిర్వహణ అధికారి గోలి నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు ఆల్వా రామకృష్ణారెడ్డి, ఆలేటి బలరాం, గోరుకంటి సుజాత, ఆల్వా గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం, బొమ్మగాని భాస్కర్ గౌడ్, తంతారుపల్లి ప్రదీప్ గౌడ్, బద్దం అంజయ్య, ఆలయ పూజారులు జేరుకుల రామ్ సింగ్, ఎలమంచి రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచితాలకు అలవాటు పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/గుండాల:** ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల ప్రజలు పని చేతకాక ఇతర రాష్ట్రాలైన బీహార్, గుజరాత్, ఒరిస్సా, అస్సాం, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల వారిపై ఆధార పడి పనులను చేయించుకుంటున్న పరిస్థితి. మొదట తెలుగు రాష్ట్రాలలో మార్వాడిలు వచ్చి పాతుకుపోయి వ్యాపారాలన్ని వారి గుప్పిట్లో పెట్టుకున్నారని, ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న ప్రజలను ప్రతి ఒక్క పనికి వాడుతుండడంతో ఇతర రాష్ట్రాల నుండి వలసలు భారీ ఎత్తున తెలుగు రాష్ట్రాలలో పెరిగిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పూటకో పార్టీ అని మందుకు, మంసానికి అలవాటు పడి పనిచేత కాలేని పరిస్థితుల్లో ఉన్నారని, పనులు చేతకాక ఇతర రాష్ట్రాల నుండి పనులకు ప్రజలను తీసుకువస్తూ తీరా సంగం పనులు చేసి వారు వెళ్ళిపోతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలానే కొనసాగితే తెలుగు రాష్ట్రాలలో ఆర్థిక సంక్షభం ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు చేయూత



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** గ్రామంలో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తూ యువ నాయకుడు బింగి మహేష్ తోడ్పాటు అందిస్తున్నారు. శుక్రవారం మండలంలోని తొండ్లాయి గ్రామ యువకులకు యువజన నాయకుడు బింగి మహేష్ తండ్రి బింగి తిరుమలేష్ జ్ఞాపకార్థంగా కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. గతంలో కూడా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రికెట్ కిట్ల పంపిణీ, సంక్షేమ పథకాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేత




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మ పురం గ్రామానికి చెందిన అంకిరెడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తి బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. తమ స్నేహితుని మరణ వార్తతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన తోటి 1998/99 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు, నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఏదైనా అండగా నిలవాలని తపనతో రూ.85 వేల ఆర్థిక సహాయంగా చేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా తమ నుండి దూరమైన స్నేహితుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ గౌడ్, బాలరాజు గౌడ్, హరినాయక్, సంతోష్ కుమార్, చంద్రమౌళి, అమరేందర్, శంకర్ గౌడ్, ఆగబుషి మల్లేష్, ఇంద్రపాల కృష్ణ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/దేవరకొండ;** అఖిల భారత విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్ జయంతులను పురస్కరించుకొని క్రీడోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ఎంకేఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఏబివిపి ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ మణికంఠ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి ఉమ్మడి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, రాకేష్, అమితేష్, సంతోష్, ఆసిఫ్, ఉమర్, ఫరూక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకో.. ప్రాణాలను కాపాడుకో...



**-హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దు**
**-మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రమాదాలకు కారణం**
**-ద్విచక్ర వాహనదారులు జర జాగ్రత్త**

**ప్రజాపక్షం/వైరా:** ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు చాలామందికి హెల్మెట్ పెట్టుకోవడానికి ఇష్టపడరు. ఎందుకంటే హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు చెదిరిపోతుందని, మోయడం భారమని హెల్మెట్ పెట్టుకోవడం లేదు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా నడిపితే ఫైన్ పడుతుందన్న భయంతో హెల్మెట్ పెట్టుకుంటున్నారు. కొంత మంది మాత్రం రోడ్డు ప్రమాణ నిబంధనలను నిబంధనలు పాటిస్తూ ముందు జాగ్రత్తతో హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్నారు. కొంతమంది మాత్రం నిర్లక్ష్యంగా హెల్మెట్ పెట్టుకోకుండానే ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారు. పోలీస్ ఆర్‌డివో అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించిన ఫైన్ కడతారు. కాని హెల్మెట్ పెట్టుకోవడం లేదు. రోడ్లపై ఎన్నో ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగిన మృతి చెందిన వారిలో మృతులు హెల్మెట్ లేక ప్రాణాలు కోల్పోయిన కనిపిస్తున్నాయి. హెల్మెట్ ప్రాముఖ్యత వివరిస్తూ రోడ్డు భద్రత నియమాలపై రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఆర్‌టిఏ అధికారులు పోలీసులు నిర్వహిస్తున్నారు. ఫుల్‌గా తాగి వాహనాలు నడిపేవారు ఏదైనా ప్రమాదం జరిగితే వారికే కాకుండా వారితో ద్విచక్ర వాహనంపై వచ్చిన బంధువులకు గాని స్నేహితులు గాని ఇతరులకు గాని రక్షణ ఇవ్వలేకపోతున్నారు.

**హెల్మెట్ వాడకం మీకు మీ కుటుంబానికి ఎంతో శ్రేయస్కరం: సిఐ నునావత్ సాగర్**

ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగా వాహనం తోలేటప్పుడు హెల్మెట్ ఉపయోగించాలి. ఎందుకంటే హెల్మెట్ అనేది తలకు పెట్టుకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తే ఎక్కడైనా ఏదైనా ప్రమాదాలు జరిగితే




క్రింద పడ్డప్పుడు మన తలకు ఎలాంటి దెబ్బ తగలకుండా ప్రాణాన్ని హెల్మెట్ కాపాడుతుంది. ఎక్కువ శాతం మద్యం మత్తులో వాహనాలు తోలేవారు హెల్మెట్ ఉపయోగించండి, ఆ హెల్మెట్ ప్రమాదం జరిగినప్పుడు మిమ్ములను కాపాడుతుంది. మీ కుటుంబ సభ్యులకు మిమ్మల్ని దూరం చేయకుండా చూస్తుంది. మద్యం సేవించి వాహనాలు నడపడం హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడపడం ఓవర్ చేయడం. నిర్లక్ష్యం అతివేగం నడపడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని వైరా సిఐ నునావత్ సాగర్ అన్నారు.

**ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎంవిఐ వరప్రసాద్**



ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రోడ్డు రవాణా జాతీయ మాసోత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటో అడ్డాల్లో ఆటో డ్రైవర్లకు మినీ లారీ ఓనర్లకు ద్విచక్ర వాహనదారులకు ప్రతిఒక్కరూ అవగాహన సదస్సులో హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో పాటు సీట్‌బెల్ట్ ధరించాలని కూడా చెప్పడం జరిగింది. కాని అధికారుల మాటలను సమీక్ష సమావేశాలు జరిగిన తీరును పట్టించుకోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ మన తలకి ఉంటే ప్రాణానికి హాని జరగకుండా కాపాడుతుందని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ తెలిపారు.

# రిజర్వేషన్లపై గ్రామాల్లో తీవ్ర ఉత్కంఠ



**-మొదలైన ఎన్నికల సందడి**
**-అధిష్టానాల ఆశీస్సులు ఎవరికో..?**
**-ఈ నెల 15 తర్వాత నోటిఫికేషన్..?**

**ప్రజాపక్షం/వైరా:** సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో రిజర్వేషన్లు ఎవరిని వర్తిస్తాయో ఎవరి రాజకీయ భవిష్యత్తు ఎన్నికల్లో పరీక్షించుకోబోతున్నాము అనే విషయంలో ప్రతి గ్రామంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకుంది. ప్రతి నలుగురు కలిసిన చోట ఒకటే మాట ఒకటే చర్చ అదే రిజర్వేషన్లు చర్చ ఇప్పుడు జరుగుతుంది. ఈ నెల15 తర్వాత ఎప్పుడైనా ఏ క్షణాల్లోనైనా సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సూచనలు ఉన్నాయని పెద్ద ఎత్తున జోరుగా చర్చ కొనసాగుతుంది. రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో వివిధ రాజకీయాల పార్టీల అధిష్టానాలు ఎవరికి అండగా ఉంటాయో ఎవరికి చేసేందుకు గ్రీన్ సిగ్నల్స్ ఇస్తారు అని ఆశావుల్లో టెన్షన్ నెలకొంది. అయితే రిజర్వేషన్లు ఎవరికి వారే కలిసి రావాలని కోరుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి చేరుకోవడం కూడా జరిగిందని బ్యాలెట్ నమూనాలు కూడా ముద్రించడం జరిగింది. ఇప్పటికే సర్పంచ్, ఎంపిటిసిలు, జెడ్పిటిసిల పదవీకాలం ముగిసిపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఎన్నికలకు సంబంధించి అధికారులను కూడా ఏర్పాటు చేసుకోవడానికి సర్వం సిద్ధం చేశారు. ఇటీవల వైరా మండలం విప్పలమడక గ్రామంలో తెలంగాణ రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫిబ్రవరి15 తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానుందని ఎన్నికలకు సిద్ధం ఉండాటనే క్యాడర్‌కు ఆయన సూచించారు. పొంగులేటి వ్యాఖ్యలతో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని క్లారిటీ వచ్చినట్లు అయింది.

# నిందితుల అరెస్టు ఎప్పుడో..?

**ప్రజాపక్షం/కారేపల్లి:**సింగరేణి మండలంలోని రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో గత నెల 30వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఆ స్కూల్‌లో పని చేస్తున్న వార్డెన్ వెంకటేశ్వర్లు ఏ1గా, ప్రధానోపాధ్యాయులు నూనావత్ శ్రీనివాస్‌లు ఏ2గా, ఏటిడబ్ల్యూవో జమరుద్దీన్ ఏ3గా కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక్కడా వరకు బాగానే ఉంది. అయితే పలు సెక్షన్‌ల ద్వారా వార్డెన్ వెంకటేశ్వర్లను ఈనెల 2వ తేదీన రిమాండ్ చేసి జైల్‌కు పంపించారు. కానీ ఆ స్కూల్‌లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ను మాత్రం రిమాండ్ చేయకుండా వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూనావత్ శ్రీనివాస్ ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులతో రామబారం నడిపి నా మీద పెట్టిన కేసు రాజీ పడాలని, మేము కొంత నగదు ఇస్తామని ఏటిడబ్ల్యూవో, శ్రీనివాస్ ఇద్దరు ఫిర్యాదు దారులతో రాయబారం నడుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కానీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘా నాయకులు తక్షణమే రిమాండ్ చేసి జైల్‌కు పంపాలని, బయట ఉండి కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని లేని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని ఏఐఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్, టిఆర్‌విస్వి, ఎంఎస్ఎఫ్, ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు.



# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన మడుపల్లి విద్యార్థులు



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్ పరీక్షలో మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబర్చి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినట్లు హెచ్ఎం తోట నర్సింహారావు తెలిపారు. పాఠశాల విద్యార్థులు చెరుకూరి రామ్‌తేజ్, పారా కార్తీక్‌లు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయనతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# భూక్య హనుమకు ఘన నివాళి



**ప్రజాపక్షం/మధిర :** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆడిట్ కమిటీ సభ్యులు, మాజీ కోశాధికారి భూక్య హనుమ ఇటీవల మృతి చెందిన సంగతి విధితమే. శుక్రవారం మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్‌లో జరిగే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ కుటుంబసభ్యుడిగా అందరితో కలిసిపోయి అందరిని నవ్వుతూ పలుకరించే హనుమ ఆకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమని, అతని మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. అనంతరం కుటుంబసభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి, రెయిన్బో రాంబాబు, చల్లా సత్యనారాయణ, గండూరి రాంబాబు, కళ్యాణపు పూర్ణచచంద్రరావు, జంగా శ్రీనివాసరావు, కొలగాని ప్రసాద్, ఆవుల సంతోష్‌కుమార్, లింగంపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం షాప్ ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రానికి చెందిన వల్లాల నాగేశ్వరాచారి మండల కేంద్రంలో నూతనంగా బంగారు దుకాణం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రొప్రైటర్ వల్లాల పవన్ చారి మాట్లాడుతూ వివాహాది శుభ కార్యక్రమాలకు సరసమైన ధరలకే బంగారు ఆభరణాలు తయారు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు అనుమూల వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాదిగలు మాదిగ ఉప కులాల 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి తెరతీసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా వైరా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి, స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపి వారికి పాలాభిషేకం చేసిన ఎస్సీ మాదిగలు, మాదిగ ఉప కులాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ వారి చిత్రపటాలాకు పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి మాదిగ మాదిగ ఉప కులాల ఎస్సీ వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం అమలుపరచని విధంగా ఈ రోజుత ఎలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి మా దగ్గర మాదిగ ఉప కులాల చిరకాల కలను సహకారం చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లుకి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు పొగులేటి శ్రీనివాసరెడ్డికి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ రాష్ట్రంలో గత పదేళ్ళు పరిపాలించిన టిఆర్ఎస్ మాదిగల పూర్తిగా నిర్లక్ష్యం చేసే కాలయాపన చేసి మాదిగలను మాదిగ ఉప కులాలను చిన్నచూపు చూసింది. కాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెడతాయని స్వాగతించి ఈనాడు ఆరు నెలల వ్యవధిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేసింది. కాంగ్రెస్ పార్టీ అని మున్ముందు కూడా మాదిగలను మాదిగ ఉప కులాలను వారి ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగం లాంటి ప్రతి విషయానికి సహకరిస్తుందని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ నాగేశ్వరరావు, పమ్మి వెంకయ్య, తేళ్లూరి వీరయ్య, మోదుగు రత్నరాజు, వేల్పుల రత్నభరత్, నారపోగు రవి, దాసరి నాగరాజు, తాటి పుల్లయ్య, వేల్పుల మురళి, మోదుగు వెంకటి, మోదుగు శ్రీహరి, ఇనపనూరి రమేష్, మీరా, పమ్మి విజయ్ రాజు, ప్రేమ్ రాజు, పమ్మి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.